భీమదేవరపల్లి : ముల్కనూరులో రాస్తారోకో చేస్తున్న దళిత సంఘాల నాయకులు

కేంద్రమంత్రి అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

దామెర/భీమదేవరపల్లి/హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 19 : బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. గురువారం దామెరలో అమిత్‌షా వ్యాఖ్యలను డీవైఎఫ్ఐ సమావేశంలో కార్యకర్తలు ఖండించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. సకలజనులకు సర్వహక్కులను ప్రసాదించిన అంబేద్కర్ దేశానికి ఆదర్శంగా నిలిచాడన్నారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి చిరంజీవి, ఇమ్మడి తేజ్‌పాల్, సాయికృష్ణ, బండి రాజ్‌కుమార్, నాగచైతన్య, శివకుమార్ పాల్గొన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో దళిత సంఘాల నాయకులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. అమిత్‌షాను కేంద్ర హోం శాఖ పదవి నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో దళితసంఘాల నాయకులు ఎల్తూరి ప్రేమ్‌రాజ్, డేగల సారయ్య, కవ్వ లక్ష్మారెడ్డి, వీరన్న నాయక్, చెప్యాల ప్రకాశ్, కండె సుధాకర్, ఎల్లన్న, మాడుగుల అశోక్, ఈశ్వరయ్య, రేణికుంట్ల భిక్షపతి, శంకర్, చిదురాల స్వరూప, శారద, చంద్రకళ, కరుణాకర్, రాజు, రామ్‌కుమార్ పాల్గొన్నారు. కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ మాట్లాడుతూ.. పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను మంత్రి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కల్యాణ్, కేయూ అధ్యక్షులు పురుషోత్తం, సాయికిరణ్, మాసాని ప్రదీప్, మల్లేశ్, భరత్, రాహుల్, సందీప్, శివ, వంశీ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, డిసెంబర్ 19 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేయూసీ సబ్ స్టేషన్ పరిధిలోని ఈద్గా ఫీడర్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు కేయూ పోలీస్ స్టేషన్, పలవేల్పుల, సీఆర్‌పీఎఫ్ క్యాంపు, టీబీ ఆస్పత్రి, కనుకయ్య హోటల్, మహాత్మానగర్, విజయగణపతి నగర్ కాలనీ, వినాయక టెంపుల్ ఏరియా, శాయంపేట సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి 12గంటల వరకు శాయంపేట, గొల్లవాడ, శాయంపేట మెయిన్‌రోడ్డు, యాదవ నగర్, అల్లూరి ఇన్‌స్టిట్యూట్ ఏరియా, నేచర్ క్యూర్ ఫీడర్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు టెంపుల్ ట్రీ విల్లాస్ ఏరియాలో విద్యుత్ నిలిపివేస్తున్నామని, ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Teachers to Teach Science from II to VII purely English Medium, Come with Resume. Timings 9.00am to 3.00pm, Kothur, HNK. Cell: 6305686228, 9293920935
NTW-7707

★Next V.V. Marketers we are hiring Marketing Executives for solar Company experience & Freshers can also apply Quali: Degree/IT/Diploma. Cont: 9618290901
NTW-15302

CHANGE OF NAME

I, MAHENDAR KARRA, S/o. Dasharatham Karra, Age: 45 Yrs. Occ: Agriculture, R/o. H.No. 2-111, Mulkapally Village, Mogullapally Mandal, Jayashankar Bhupalpally District. TS. Pin: 506366. I have changed my name MAHENDAR KARRA to KARRA MAHENDAR REDDY. should be considered for all Records & Transactions.
- KARRA MAHENDAR REDDY

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్రక్టిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఎస్సీ ఏకసభ్య కమిషన్‌కు వినతుల వెల్లువ

వర్గీకరణ తర్వాతే రిజర్వేషన్లు అమలు చేయాలని విజ్ఞప్తి

హనుమకొండ/కాజీపేట/మడికొండ, డిసెంబర్ 19 : ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన అభిప్రాయ సేకరణ(బహిరంగ విచారణ)కు వినతులు వెల్లువలా వచ్చాయి. జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేయాలని, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాగే ఎస్సీ వర్గీకరణపై కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని విన్నవించుకున్నారు. భవిష్యత్తులో లీగల్ సమస్యలు రాకుండా ఎస్సీ వర్గీకరణ చేయాలని తెలంగాణ మాదిగ జేఏసీ నాయకుడు వీరేందర్ వినతిపత్రం అందజేశారు. మాదిగల ఆకాంక్షకు అనుగుణంగా జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేయాలని గోవింద్ నరేశ్, ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షుడు మంద కుమార్, ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు బొర్ర భిక్షపతి విన్నవించారు. 15 శాతం ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్‌ను జనాభా దామాషా ప్రకారం వర్గీకరించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోరారు. సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి అత్యంత వెనుకబడ్డ మిత అయ్యల్‌వార్ కులాన్ని గ్రూప్-ఏలో చేర్చాలని ఆ సంఘం వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు కమిషన్‌ను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఎస్సీ నేతకాని కులం జనాభా 20లక్షల వరకు ఉంటుందని, తమ కులాన్ని ఎస్సీ వర్గీకరణ సందర్భంగా ఏ గ్రూపులో చేర్చి, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విన్నవించుకున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి వివిధ

కాజీపేట : జస్టిస్ షమీమ్ అక్తర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాల కులస్తులు

పథకాల ద్వారా విద్య, ఉద్యోగాల్లో ఎవరు ఎంత లబ్ధి పొందారనే లెక్కలు ముందుగా తేల్చాలని, శాస్త్రీయబద్ధంగా వర్గీకరణ జరగాలని జోరిక రమేశ్ విజ్ఞప్తి చేశారు. సమగర(మోచి) కులానికి సరియైన గుర్తింపు ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. దళితుల్లో అత్యంత వెనుకబడ్డ పంబాల కులాన్ని ఎస్సీ ఏ గ్రూప్‌లో చేర్చి అధిక శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ పంబాల కుల వృత్తి కళాకారులు కోరారు. ఎస్సీ వర్గీకరణలో బైండ్ల కులానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి న్యాయం చేయాలని బైండ్ల (భవనీయ) సంఘం నేతలు ఏక సభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌కు విన్నవించారు. తెలంగాణలో ఎస్సీ కులగణన తర్వాతే వర్గీకరణ రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు మర్యాల కృష్ణ అన్నారు. ఈ మేరకు ఆయన ఏక సభ్య కమిషన్‌కు వినతిపత్రం అందజేశారు. సభ్యులు పప్పల గోవర్ధన్, సీహెచ్ కొమ్మాలు, కొండ్ర నర్సింగరావు, తండమల్ల వేణు, పోతుల సాంబయ్య, జానపట్ల యాదగిరి, బండారి నర్సింగరావు, పరుశ బల్‌రాం, మర్యాల ప్రవీణ్ పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఏకసభ్య కమిషన్‌కు గ్రేటర్ 63వ డివిజన్‌కు చెందిన సమగర కుల సంఘం ఆధ్వర్యంలో మద్దతు తెలుపుతూ వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బెదరకోట రంజిత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సల్లా లక్ష్మణ్, కోశాధికారి చంద్రగిరి రాజు, సల్ల సత్యం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే మడికొండకు చెందిన జాంబవ సంఘం, ఇతర రాజకీయ పార్టీల నాయకులు వినతిపత్రం అందజేశారు. జాంభవ సంఘం అధ్యక్షుడు అరూరి వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ 46వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల దేవేందర్, జాంభవ కుల సంఘం డైరెక్టర్ వస్కుల పెద్దరాజు, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్ పాల్గొన్నారు.

సుబ్బయ్యపల్లిని సందర్శించిన చైర్మన్..

హసన్‌పర్తి : గ్రేటర్ 65 డివిజన్ పరిధిలోని సుబ్బయ్యపల్లిలో ఎస్సీ కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ సందర్శించారు. అనంతరం ఎస్సీ కాలనీ వాసులతో మాట్లాడి వారి స్థితిగతులు, విద్య, ఉద్యోగం, సంక్షేమం, ఉమ్మడి రిజర్వేషన్ ఫలాలు ఎంతవరకు అందాయని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్డీవో రమేశ్ రాథోడ్, డీసీడీవో భాగ్యలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్, ఈడీఎస్సీ బాలరాజు, సోషల్ వెల్ఫేర్ డీడీ శ్రీలత, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్టరవి, భిక్షపతి పాల్గొన్నారు.

కాంప్లెక్స్ నిర్మాణ పనులు నిలిపివేయాలి

వరంగల్, డిసెంబర్ 19 : అజాంజాహీ మిల్లు కార్మిక భవన స్థలంలో కాసం షాంపింగ్ మాల్ పేరుపై ఇచ్చిన భవన నిర్మాణ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు గురువారం కార్పొరేషన్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, రావు పద్మ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్పొరేటర్లు వినతిపత్రం అందజేశారు. యూనియన్ భవన నిర్మాణం కోసం 1959లో అజాంజాహీ మిల్లు మేనేజర్ పేరుపై మున్సిపాలిటీ అనుమతులు మంజూరు చేసిందని, 11-15-33/1 ఇంటి నంబర్‌ను కేటాయిందని వారు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. దాన్ని రికార్డుల నుంచి తొలగించారని తెలిపారు. కార్పొరేటర్లు చాడ స్వాతి, రావుల కోమల, బైరి లక్ష్మి, జలగం అనిత, అడెపు స్వప్న, మునిగాల సరోజన, గురుమూర్తి శివకుమార్, గందె కల్పన, గుజ్జుల వసంత ఉన్నారు.

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు వినతిపత్రం అందజేస్తున్న ఐక్య పోరాట కమిటీ నాయకులు

కార్మిక భవన స్థలం కాపాడాలి..

అజాంజాహీ కార్మిక సంఘం భవన స్థలాన్ని కాపాడాలని ఐక్య పోరాట కమిటీ నాయకులు కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. 19వ డివిజన్ లక్ష్మీపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 90లో 12 గుంటల భూమిలో మున్సిపాలిటీ అనుమతులతో మిల్లు కార్మిక సంఘ భవనం నిర్మించారని తెలిపారు. అయితే నగరానికి చెందిన వస్త్ర వ్యాపారి కాసం నమఃశివాయ దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వివరించారు. గ్రేటర్ అధికారులు ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేసి, నిర్మాణ పనులను నిలిపివేయాలన్నారు. కమిటీ నాయకులు సింగారపు బాబు, నలిగంటి రత్నమాల, పనాస ప్రసాద్, సుంచు జగదీశ్వర్, సుమన్, బండి కోటేశ్వర్, గంగుల దయాకర్, శ్రీనివాస్ ఉన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 19 : హనుమకొండ, వరంగల్ డిపోల పరిధిలో ప్రయాణికుల కోసం శుక్రవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రెండు డిపోల డీఎంలు ధరమ్‌సింగ్, వంగల మోహన్‌రావు తెలిపారు. డిపో పరిధిలోని జమ్మికుంట, వేలేరు, ఐనవోలు, పర్వతగిరి, సంగెం, ఖిలా వరంగల్, హనుమకొండ, హసన్‌పర్తి, కమలాపూర్, వరంగల్, హనుమకొండ, కాజీపేట, పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు డిపో అభివృద్ధి, బస్సు సర్వీసులపై తమ అభిప్రాయాలను 9959226049 నంబర్‌లో తెలపాలన్నారు. వరంగల్ డిపో పరిధిలోని హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల రూట్ల ప్రయాణికులు తమ సలహాలు, సూచనలు 9866373825 నంబర్‌లో తెలపాలని సూచించారు.

నేడు కేడీసీలో మైక్రోబయాలజీ అతిథి అధ్యాపక పోస్టు ఇంటర్వ్యూలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 19 : హనుమకొండ కాకతీయ ప్రభుత్వ కాలేజీలో మైక్రోబయాలజీ అతిథి అధ్యాపక పోస్టు కోసం ఈ నెల 20న ఉదయం 10.30 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజారెడ్డి తెలిపారు. యూజీసీ నిబంధనల ప్రకారం పీజీలో 55 శాతం మార్కులు, నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హతలు ఉన్న అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

షెడ్డులో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరిస్తున్న ఎస్ఎఫ్‌వో దయాకర్

అగ్నిప్రమాదాలపై అవగాహన

కాజీపేట, డిసెంబర్ 19 : కాజీపేట రైల్వే డీజిల్ లోకో షెడ్డులో రాష్ట్ర విపత్తు, అగ్ని మాపక సేవల శాఖ ఆధ్వర్యంలో గురువారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హనుమకొండ ఎస్ఎఫ్‌వో దయాకర్ అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ, పరికరాల వాడకం తదితర అంశాలపై వివరించారు. అనంతరం అగ్ని మాపక పరికరాలను ఉపయోగించి మంటలను ఆర్పే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షెడ్డు సీనియర్ డీఎంఈ వెంకట్‌కుమార్, డీఎంఈ అనికేత్ గాంధీ, ఏడీఎంఈలు భానుప్రకాశ్, శ్రీనివాస్‌రావు, కార్యక్రమ ఇన్‌చార్జి గరిమిల్ల రాజేశ్వర్‌రావు, అగ్నిమాపక సిబ్బంది యాకూబ్, గౌతం మునీ, రాజ్‌కుమార్, వంశీ, రామారావు పాల్గొన్నారు.

వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్, అడ్వైజర్‌గా అనితారెడ్డి

హనుమకొండ, డిసెంబర్ 19 : వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్, అడ్వైజర్‌గా అనితారెడ్డిని నియమించినట్లు చైర్మన్ రామానుజస్వామి తెలిపారు. జిల్లా స్థాయి నుంచి నేషనల్ స్థాయి వరకు వినియోగదారులకు సేవచేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని అనితారెడ్డి అన్నారు.

ఆకతాయిలకు కౌన్సెలింగ్

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 19 : హనుమకొండ పబ్లిక్ గార్డెన్ ఏరియాలో షీ టీం బృందం గురువారం సాయంత్రం రెక్కీ నిర్వహించి 20 మంది ఆకతాయిలను పట్టుకొని కౌన్సెలింగ్ ఇచ్చారు. షీ టీం ఇన్‌స్పెక్టర్ సుజాత మాట్లాడుతూ.. మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు 8712685257, 8712685142, 8712685270 నంబర్లకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై కంచి విద్యాసాగర్, హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, భాస్కర్, యాదగిరి, కానిస్టేబుల్స్ వంశీ కృష్ణ, రాంరెడ్డి, మహిళా కానిస్టేబుళ్లు పూర్ణ, సువార్త పాల్గొన్నారు.

జీఎంపీఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

ఐనవోలు, డిసెంబర్ 19 : జీఎంపీఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసినట్లుగా ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా జీఎంపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెల్ల చిన్న రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల ముందు గొర్ల కాపరులకు రూ.2 లక్షల నగదు బదిలీ చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలాధ్యక్షుడు పిడుగు దయాకర్, యాకయ్య, బద్వేల్, సంపత్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎస్వీఎస్‌లో మహిళా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

హసన్‌పర్తి, డిసెంబర్ 19 : మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో ముందుండాలని ఎస్వీఎస్ కళాశాల వైస్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి సువర్ణ సూచించారు. భీమారంలోని ఎస్వీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో అండర్-18 ఇంటర్ కాలేజీయేట్ మహిళా క్రికెట్ టోర్నమెంట్ పోటీలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థినులు చిన్న వయసు నుంచే క్రీడల్లో పాల్గొనడం సంతోషమన్నారు.

మహిళా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న వైస్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి సువర్ణ

11 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

హసన్‌పర్తి, డిసెంబర్ 19 : మండలంలోని వంగపహాడ్‌లో టాటా ఏస్‌లో 11క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా హసన్‌పర్తి పోలీసులు గురువారం పట్టుకున్నారు. వాటి విలువ సుమారు రూ.31వేలు ఉంటుందని సీఐ చేరాలు పేర్కొన్నారు. హసన్‌పర్తి పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా కమలాపూర్ మండలం అంబాలకు చెందిన గోల్కొండ రాజేశ్, గుడిపాక అక్షయ్, లేబర్‌కాలనీకి చెందిన దోవిందుల గణేశ్, సాయి కలిసి రేషన్ బియ్యాన్ని పలు గ్రామాల్లో చౌకగా కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో టాటా ఏస్ వాహనంలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. అనంతరం వాహనాన్ని సీజ్ చేసి నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 19 : హనుమకొండ జేఎన్ఎస్‌లో గురువారం రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలను జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సత్యశారదతో కలిసి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రం, దేశానికి గుర్తింపు తీసుకురావాలన్నారు. సత్యశారద మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లో తమ ప్రతిభ చాటాలన్నారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కాగా, వర్చువల్ విధానంలో హైదరాబాద్ నుంచి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడారు. పోటీల్లో 15 జిల్లాల నుంచి 200 మంది బాలబాలికలు, 50 మంది అధికారులు పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్, జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోత్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.



క్రీడాకారులకు బహుమతి అందజేస్తున్న శివసేనారెడ్డి, ఇన్‌చార్జి కలెక్టర్

విద్యుదాఘాతంతో మహిళ మృతి

కమలాపూర్, డిసెంబర్ 19 : మండలంలోని మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన చెనుమల్ల సుభద్ర(52) విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు సీఐ హరి కృష్ణ గురువారం తెలిపారు. సుభద్ర స్నానం చేసేందుకు వాటర్ హీటర్ పెడుతుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ రావడంతో స్పృహతప్పి పడిపోయింది. చికిత్స కోసం కమలాపూర్ ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్లు చెప్పారు. భర్త సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

చోరీకి పాల్పడిన మహిళలను పట్టుకున్న గ్రామస్తులు

కమలాపూర్, డిసెంబర్ 19 : మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన పోతరాజు కనుకయ్య ఇంట్లో దొంగతనానికి పాల్పడిన ఇద్దరు మహిళలను గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించిన ఘటన గురువారం జరిగింది. జమ్మికుంటకు చెందిన ఇద్దరు మహిళలు కాగితాలు ఏరుకునేందుకు వచ్చి కనుకయ్య ఇంటికి తాళం వేసి ఉండడంతో పగులకొట్టి ఇంట్లోకి చొరబడి కొప్పెర, బిందెలు సర్దుకుని బయటకు వస్తుండగా గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

56 లీటర్ల గుడుంబా పట్టివేత

ఆత్మకూరు, డిసెంబర్ 19 : మండల కేంద్రంలో బైక్‌పై గుడుంబా తరలిస్తుండగా పట్టుకున్నామని సీఐ సంతోశ్‌కుమార్ తెలిపారు. నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన ఇస్లావత్ రాజేందర్ వరంగల్ నగరానికి తరలిస్తుండగా మండల కేంద్రంలో పట్టుకున్నామన్నారు. వ్యక్తిని అరెస్ట్ చేసి, 56 లీటర్ల గుడుంబా, బైక్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

కాజీపేట, డిసెంబర్ 19 : పట్టణంలో ఓ వ్యక్తికి విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలైన ఘటన గురువారం జరిగింది. కాజీపేట చౌరస్తా- సోమిడి రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాలను బీహార్ రాష్ట్రానికి చెందిన దినసరి కూలీలు పక్కకు జరిపే పనులు చేపట్టారు. కాగా, ఆ ప్రాంతంలో ఇటీవల రెండు నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయగా, కూలీలు విద్యుత్ లైన్లను కలిపారు. సోయెల్ (26) పనిముట్టును అక్కడే మర్చిపోయి కిందికి దిగాడు. ఈ క్రమంలో అధికారులు ఆ ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. పనిముట్టు కిందికి తీసుకొచ్చేందుకు సోయెల్ ట్రాన్స్‌ఫార్మర్‌కు పైకి ఎక్కి పట్టుకోగా, విద్యుత్ షాక్ తగిలి కిందపడిపోయాడు. తోటి కూలీలు వెంటనే అతడిని నగరంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించినట్లు చెప్పారు.

గుట్కా విక్రేతల అరెస్టు

కాజీపేట, డిసెంబర్ 19 : ప్రభుత్వ నిషేధిత గుట్కాలను విక్రయిస్తున్న ఐదుగురిని కాజీపేట పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన గురువారం జరిగింది. సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలో ఎస్సై నవీన్‌కుమార్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పలువురు గుట్కాలను అమ్ముతున్నటు విశ్వనీయ సమాచారం వచ్చిందన్నారు. సోమిడిలో రంగు ప్రేమ్ సాగర్, విష్ణుపురిలో దుబ్బేటి నారాయణ, బైరబోయిన సదానందం, గొట్టిముక్కుల నటరాజ్, దర్గా కాజీపేటలో ఎండీ అఫ్జల్ వద్ద దాదాపు రూ.6వేల విలువైన గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నట్లు తెలిపారు. ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

వరంగల్, డిసెంబర్ 19 : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. గురువారం 17వ డివిజన్‌లో సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దరఖాస్తులను సమర్థవంతంగా సర్వే చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, ఆర్‌వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో వివరాలు సేకరించాలి..

పరకాల : ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో క్షేత్ర స్థాయిలో వివరాలు సేకరించాలని ఆర్డీవో నారాయణ అన్నారు. పట్టణంలోని 14వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేయాలన్నారు. అవసరమైన భూమి పత్రాలు, ఆహార భద్రతా కార్డు, ఇంటి యజమానురాలి ఫొటో తదితర వివరాల సేకరణలో ఎలాంటి తప్పులకు తావివ్వొద్దన్నారు. కార్యక్రమంలో మార్క ఉమాదేవి పాల్గొన్నారు.

రేపు ప్రపంచ ధ్యాన దినోత్సవ ర్యాలీ

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 19 : అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా వరంగల్ పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 21న హనుమకొండ పబ్ల